లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధి చౌరస్తాలో మోత్కూర్ రోడ్డులో గల బస్సుషెల్టర్‌లో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య మాట్లాడుతూ ఎండాకాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ వేసవి కాలంలో ఆ పట్టణానికి వచ్చే రైతులు, విద్యార్థులు సామాన్య ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చౌరస్తా వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

బుధవారం | ఏప్రిల్ 10, 2024 | www.navatelangana.com

ఈద్ నమాజ్ 9 గంటలకు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) నమాజ్ నార్కట్‌పల్లి పట్టణంలోని ఈద్గాలో ఈనెల 11న ఉదయం 9 గంటలకు ప్రత్యేక నమాజ్ జరుపబడుందని మస్జీద్ సారాయి మీర్ ఆలంఇమామ్ హఫీజ్ మహమ్మద్ మతిన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా చేసే ఈ నమాజుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు.సకాలంలో విచ్చేసి నమాజ్ చదవాలని సూచించారు.

నర్రా స్ఫూర్తితో..

ఎన్నికల్లో నిస్వార్థ ప్రజానాయకుల్ని ఎన్నుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

ఆదర్శ ప్రజా నాయకులు, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో అమరజీవి నర్రా రాఘవరెడ్డి తొమ్మిదవ వర్ధంతిసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో, ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా ప్రముఖులన్నారు. చట్టసభలలో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజుల్లో లేవన్నారు.మాజీ ముఖ్యమంత్రిఎన్టీ రామారావు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగమైతే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు వెంటబెట్టుకుని ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని సూచించారని, అందుకు అనుగుణంగానే నేటి ఎస్ఎల్బీసీ లిఫ్ట్ స్కీమ్ అని చెప్పారు. ఏ విషయమైనా కులంకూశంగా చర్చించి పరిష్కరించేవారన్నారు.ప్రజాప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. మాటలు చెప్పకుండా కాలయాపన



నల్లగొండ టౌన్....



నకిరేకల్....

చేయకుండా ప్రజలకు పనిచేసే విధంగా ఉండాలన్నారు.తన జీవితమంతా పోరాటాలతో సమస్యలతో కూడుకున్నప్పటికీ వడిదొడ్కు లేకుండా నమ్ముకున్న ఆశయం కోసం చివరి వరకు నిలబడ్డారని చెప్పారు.అయన అధికారులతో చర్చించేటప్పుడు తెలుగు భాషలోనే మాట్లాడేవారని, అధికారులతో కూడా మాతృభాషలోనే ప్రజలకు సమాధానం చెప్పాలని చెప్పే వారని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి పెద్ద ఊర్లో హైస్కూల్ నిర్మాణం చేయించారని, మంచినీటి సమస్య ఆరోగ్య సమస్యలు లేకుండా చూశారని చెప్పారు. అమరజీవి నర్రా రాఘవరెడ్డి పేరుతో



కేతేపల్లి....

షుగర్ బీపీ, ఫిట్స్ పక్షవాతం రోగులకు మందులు ఇస్తున్నామని చెప్పారు. ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని

పిలుపునిచ్చారు.ఈ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున,జిల్లా కార్యదర్శివర్గసభ్యులు సయ్యద్‌హాషం, సీహెచ్.లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, మల్లం మహేష్, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మన్నెంభిక్షం, బొల్లు రవీంద్రకుమార్,మారగోని నగేష్, సైదాచారి, కోట్ల అశోక్‌రెడ్డి, శోభన్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్ర రాఘవరెడ్డి తొమ్మిదో వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక నర్రారాఘవరెడ్డి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ రాఘవరెడ్డి నీతికి, నిజాయితీకి మారుపేరన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నకిరేకల్ నియోజకవర్గ నుండి ఆరు సారు ఎమ్మెల్యేగా సీపీఐ(ఎం) నుండి ఎన్నికై శాసనసభ ఉపపక్ష నేతగా, పక్షనేతగా పనిచేశారన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలతో పాటు రాష్ట్ర సమస్యలను శాసనసభ దృష్టికి తీసుకువచ్చి వాటికి పరిష్కారమార్గాలను చూపించి తనదైన పద్ధతిలో ప్రభుత్వాలను ఇరుకునపెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రివెంకటయ్య, పార్టీ సీనియర్ నాయకులు యానాలకృష్ణారెడ్డి, సాకుంట నర్సింహ,వంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, ఆకులభాస్కర్, ఆదిమల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: మాజీ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి జీవితం ఆదర్శనీయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు అన్నారు.కేతేపల్లి మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నర్రా 9వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన నర్రా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థుమారయ్య, రైతుసంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, సీపీఐ(ఎం) మండల నాయకులు చౌగోని నాగయ్య, వంగూరి వెంకన్న, పెరిక మల్లయ్య పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన సిపిఎం సీనియర్ నేత నర్రా రాఘవరెడ్డి సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాఘవరెడ్డి వర్థంతి సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు రాచకొండ శ్యాంసుందర్, శీలా రాజయ్య, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి బూరుగు శ్రీను, వివిధ ప్రజా సంఘాల నాయకులు రమేష్, యాదయ్య, నర్రా భిక్షం రెడ్డి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మాజీ శాసన సభ పక్ష నేత మాజీఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి యువతకు ఆదర్శమని సీపీఐ(ఎం)



నార్కట్‌పల్లి...



చిట్యాలటౌన్.....

మండల కార్యదర్శి చెరుకుపెద్దులు పేర్కొన్నారు. నర్రా రాఘవరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్, అర్థం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రతినిధికి నిలువెత్తు రూపం నర్రా రాఘవరెడ్డి

- **సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నిజమైన ప్రజాప్రతినిధి అంటే ప్రజలకు ఆదర్శంగా నిలవాలి, అలాంటి నాయకులలో నర్రా రాఘవరెడ్డి ఒకరు. ప్రజా ప్రతినిధికి నిలువెత్తు రూపం ఆయనే అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు.తిప్పర్తిలో నర్రా రాఘవరెడ్డి భవన్‌లో నర్రా రాఘవరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అయనా మాట్లాడుతూ నేటితరం నర్రా రాఘవరెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, మాటలు చెప్పకుండా, కాలయాపన చేయకుండా ప్రజల కోసం పనిచేసే విధంగా ఉండాలన్నారు. తన జీవితమంతా పోరాటాలతో, సమస్యలతో కూడు కున్నప్పటికీ వడి దుడుకు లేకుండా నమ్ముకున్న ఆశయం కోసం తుద కంట వరకు నిలబడ్డారని కొనియాడారు. ఆయన అధికారులతో చర్చించేటప్పుడు తెలుగు భాషలోనే మాట్లాడేవారన్నారు. వారు కూడా మాతృభాషలోనే ప్రజలకు సమాధానం చెప్పాలని చెప్పే వారని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి పెద్ద ఉరీ లో హైస్కూలు నిర్మాణం చేయించారని, మంచినీటి సమస్య, ఆరోగ్య సమస్యలు లేకుండా చూశారని చెప్పారు.ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి ప్రముఖులని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరిన నాయకుడని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తన సమస్యగా అనుకొని వారి సమస్యను వెంటనే పరిష్కరించిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మన్నెం భిక్షం, మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్, జంజిరాల సైదులు, అకిటి లింగయ్య, పోకల శశిధర్, మంత్రల మంగమ్మ, కోట్ల గోవర్ధన్‌రెడ్డి, సంకోజు శరత్, మైల సైదులు, భైరు కాశీరాములు, కన్నెబోయిన శంకర్, తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 26వ వార్డులో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని కౌన్సిలర్ ఎండి ఫాతిమా ఖాజామరుద్దీన్ పారిశుధ్య కార్మికులకు మంగళవారం దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెద్ద మసీద్ అధ్యక్షులు ఎస్‌కె.మహ్మద్, ఎస్‌కె.ఖాజీ మోయినుద్దీన్,ఆర్.జనార్ధన్, ఎస్‌కె.గౌస్, చిన్నారి ముస్తఫా, ఖాజా పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది పండుగ సంబురాలు



నల్గొండటౌన్....

నవతెలంగాణ-నల్గొండటౌన్

ఉగాది పర్వదిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డితో కలిసి కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి క్రోధి నామ సంవత్సర పంచాంగ ఫలితాలు పురోహితులు చదివి వినిపించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ చీర పంకజ్‌యాదవ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్ట మల్లికార్జున్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మెన్ మందడిసైదిరెడ్డి,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్,సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, కంచనపల్లి రవీందర్‌రావు,నారబోయిన భిక్షం,చింతల యాదగిరి, మాజీ జెడ్పీటీసీ తుమ్మల లింగస్వామి,పార్టీ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,మండలఅధ్యక్షులు.పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య, కౌన్సిలర్లు యామా కవితా దయాకర్, మారగొని గణేష్, సింగిల్‌విండో చైర్మెన్ దోటి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి సందినేని జనార్ధన్‌రావు, మండల కార్యదర్శి బడుపుల శంకర్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, చకిలం వేణుగోపాలరావు,మెరుగుగోపి, గుండ్రెడ్డి యుగంధర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది ఉత్సవాల్లో గుత్తా సుఖేందర్‌రెడ్డి

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ పండుగ సందర్భంగా మంగళవారం నల్లగొండ క్యాంపు కార్యాలయంలో ఉగాది ఉత్సవాల్లో తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరయ్యారు.ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆత్మీయులకు , నేతలకు , తన సిబ్బందికి ఉగాది పచ్చడి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.చెడులు తొలగిపోయి అందరికి అంత మంచి జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఐతగోని స్వామిగౌడ్, కె.గోపాల్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి పట్టణకేంద్రంలో తెలుగుసంవత్సరాదిఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.బీఆర్ఎస్ యువ నాయకులు నడింపల్లి నరేష్‌యాదవ్ సకుటుంబ సమేతంగా సంప్రదాయ పద్ధతిలో ఉగాది పచ్చడి కలిపి ప్రత్యేక పూజలు చేశారు.



నార్కట్‌పల్లి...

నకిరేకల్: శ్రీ క్రోధి సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగృహంలో ఏర్పాటు చేసిన ఉగాది పండుగ వేడుకల్లో కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంవత్సరం వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది.. రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణలో నిత్య వసంతం నెలకొన్ననున్నదని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా దాని అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి, వ్యవస్థ పరిపుష్టమైతుందన్నారు. తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. 'శ్రీ క్రోధి 'నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు భారతదేశం మరింత గొప్పగా అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ క్రోదినామ సంవత్సరంలో ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు.ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. దినదినాభివృద్ధి సాధిస్తూ, దేశంలో అగ్రగామిగా వెలుగొందుతున్న తెలంగాణ రాష్ట్రం ప్రస్తుత శ్రీ క్రోదినామ సంవత్సరంలో మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖఃసంతోషాలతో ఆనందోత్సాహాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మేనిఫెస్టో సభ్యులు చామల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చండూర్ : మండలంలో, మున్సిపల్ పట్టణంలో, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తీపి, కారం, పులుపు,వాగరు షడ్రుచులతో పచ్చడితో, తీపి వంటలతో ఘనంగా జరుపుకున్నారు. క్రోధి నామ సంవత్సరంగా ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో, పంటలు బాగా పండాలని ,సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రజలు కోరుకున్నారు. కొత్త పంచాంగములతో వారి రాశి ఫలాలను ఆదాయం, వ్యయం , అవమానంలా గురించి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళవెంకన్న, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్...

కేతేపల్లి: శ్రీ క్రోదినామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలను మంగళవారం కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలు తీపి పులుపు చేదు వగరు రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవించారు. దేవాలయాల్లో ముక్కులు చెల్లించుకున్నారు.గ్రామాలలో పంచాంగ శ్రవణం పఠనం నిర్వహించారు.ఉగాది పండుగ సందర్భంగా మండల ప్రజలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేములవీరేశం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు ,ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి



మండలంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయురాలు విధులు నిర్వహిస్తున్న కలకోట్ల.లావణ్య ఇటీవల ఆటో ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ మృతి చెందింది.ఈ సందర్భంగా మంగళవారంటి ఎస్‌పీ ఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో కుటుంబానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమె తల్లిదండ్రులైన కలకోట్ల. చంద్రయ్య-నిర్మల దంపతులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపి జాజిరెడ్డిగూడెం మండల టీఎస్‌పీఆర్టీయూ సభ్యులు తమ వంతు సహాయంగా అందజేసిన రూ.20,000 నగదును వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి.మహేష్, జిల్లా కార్యదర్శి యం.రాము జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు డి.యల్లయ్య ప్రధాన కార్యదర్శి వి.సైదులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

బుధవారం | ఏప్రిల్ 10, 2024 | www.navatelangana.com

ప్రజల జీవితాల్లో ఉగాది కొత్త వెలుగులు నింపాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

క్రోధినామ సంవత్సరంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపి అందరూ సుఖసంతోషాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,టీపీసీసీడెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి పేర్కొన్నారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని స్థానిక పబ్లిక్‌క్లబ్‌లో అధ్యక్షులు గాయంపట్టాభిరెడ్డి,సెక్రెటరీ బొల్లు రాంబాబుల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేదపండితులు పంచాంగ పఠనం చేశారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాయం పట్టాభిరెడ్డి, సెక్రెటరీ బొల్లు రాంబాబు, వంగవీటి రామారావు, మేకల వెంకట్రావు, నాగార్జున, రావెళ్ల సీతారామయ్య, రామిరెడ్డి, వేనేపల్లిసత్యనారాయణ, చంద్రశేఖర్, వేణు గోపాలరావు, రాబిన్, కారుమంచి సత్యనారాయణ, తోటరంగారావు పాల్గొన్నారు.



అమరవీరుల ఆశయాలు సాధిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్



తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు అనేక ఉద్యమాల్లో పాల్గొని అమరులైన అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.మంగళవారం పట్టణంలో ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నర్రా రాఘవరెడ్డి, మునగాల పరగణా, సీపీఐ(ఎం) నాయకులు ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వర్థంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.నర్రా రాఘవరెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న గొప్ప నాయకులని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపక్ష నాయకుడిగా నకిరేకల్ నియోజకవర్గంలో ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఎడమ కాలువపై ఉన్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని, రైతు, వ్యవసాయ, కార్మికులు, ప్రజల సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాల పైన అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు.ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నగారైన ముదిరెడ్డి ఆదిరెడ్డితో పాటు మునగాల మండలంలో పార్టీ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిలబడి పోరాటాలు చేసిన నాయకుడు శ్రీనివాసరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, టౌన్ నాయకులు రాములు, కాటయ్య, యాకోబు, శ్రీను, పూర్ణయ్య, రామారావు, షేక్‌సైదా, నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.



రైతు సమస్యలపై చిత్రం నిర్మించడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్


దేశానికి అన్నం పెట్టే రైతుల సమస్యలు ప్రజలందరికీ అర్థమయ్యేలా వెబ్ సినిమా నిర్మించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని వారి నివాసంలో నిర్మాతలు రోడ్డవేని శ్రీనివాస్, బుడిగం లికిత్‌కుమార్, పూజిత్ కుమార్, దర్శకులు సాయి నిఖిల్ నిర్మించిన వ్యవస్థ యూట్యూబ్ షార్ట్ ఫిలింను వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రాంతానికి చెందిన కళాకారులు సందేశాత్మకమైన చిత్రాలను నిర్మిస్తూ ప్రజలందరి ఆదిరాభిమానాలు పొందడం పట్ల చిత్రబృందం యూనిట్ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు. కాగా ఈ షార్ట్ ఫిలింలో పట్టణానికి చెందిన బుడిగం నరేష్, గుండపునేని ప్రభాకర్‌రావు,ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, పుల్లారావు, శరత్, కమతం. వెంకటయ్య, సత్యనారాయణ నటులుగా నటించారు. సాయిశ్రీనివాస్ ఈ చిత్రానికి కెమెరామెన్‌గా పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీని వాస్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ బుడిగంనరేష్, డైరెక్టర్ ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హెల్పర్లకు భారంగా మారిన రీడింగ్‌లు

- గడువులోపు తీయకపోతే చర్యలు సస్పెండ్లు కూడా తప్పవనే ఆదేశాలు

నవతెలంగాణ-మునగాల

ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంటులో విధులు నిర్వహిస్తున్న హెల్పర్లకు,లైన్‌మెన్లకు డొమెస్టిక్ రీడింగ్ ప్రక్రియ కత్తిమీద సాములా తయారైంది.ప్రతి నెల ఆరవ తేదీ వరకు రీడింగ్‌లు పూర్తి చేయాలని ఉన్నతాధికారులు హెల్పర్లకు ఆదేశాలు జారీ చేశారు.గడువు లోపు రీడింగ్ పనులను పూర్తి చేయని వారిపై కఠినమైన చ ర్యలు తీసుకుంటామని అధికారులు అల్టీమేటం ఇచ్చారు. రెండు నెలలుగా ఈ నిబంధనలు అమలులోకి వచ్చి నట్లు సమాచారం.దీంతో హెల్పర్లు ప్రతినెల ఆరవ తేది దగ్గర పడుతుందంటేనే అదిరిపోతున్నారు.రీడింగ్‌లో ఏమాత్రం జాప్యం జరిగినా హెల్పర్ లైన్‌మెన్లపై వేటుపడక తప్పదనే హెచ్చరికలున్నాయి.సరైన సమయంలో రీడింగ్ పూర్తి చేయకుంటే ఇంక్రిమెంట్లు, సస్పెండ్ కూడా చేస్తామనే ఆదేశాలు అమలులోకి వచ్చినట్లు తెల్సింది.గతంలో 15వతేదీ వరకు రీడింగ్‌లు పూర్తి చేసేందుకు అవకాశం వుండేది.ప్రస్తుతం ఆ విధానానికి సంస్థ స్వస్తి పలికింది.దీంతో హెల్పర్లు ఆఘమేఘాల మీద రీడింగ్ పనులు పూర్తి చేసేందుకు తిప్పలు పడుతున్నారు.ప్రతినెలా 1నుంచి 6వ తేదీ వరకు పొద్దస్తమానం శ్రమిస్తున్నామని తెలపుతున్నారు.అయినా కొన్ని ఇళ్లకు డోర్ లాక్ చేసి వుండటంతో రీడింగ్ తీయ టం సాధ్యం కావడం లేదని వాపోతున్నారు.దీంతో పదే పదే ఆ ఇళ్ళకు వెళ్ళక తప్పడం లేదంటున్నారు.కొన్ని మీటర్లు ఐఆర్ తీసుకోపోవడం ఇంకా



నెట్‌వర్క్ సమస్యల కారణంగా మీటర్ రీడింగ్‌లు కష్టంగా మారిందని సిబ్బంది

అంటున్నారు.పట్టణాల్లో డొమెస్టిక్ కనెక్షన్లు అధికంగా వుండడంతో రీడింగ్‌లు పూర్తి చేయడం భారంగా మారిందని తెలుపుతున్నారు. ఇంకా ఎక్కడైనా బ్రేక్‌డౌన్ అయితే అర గంటలోపు ప్రాబ్లమ్ ఎక్కడుందో తెలుసుకోవాలి.ఎక్కడ కరెంటుపోయినా ఎందుకు పోయిందో వివరణ ఇవ్వాల్సి వుంటుందన్నారు.ఎల్సీ తీసుకోవాలంటే అధికారు ల అనుమతిని తప్పనిసరి చేశారు.10 నిమిషాలు ఎల్సీ కోసం స్థానిక ఏఈ అంత కంటే ఎక్కువ సమయం అయితే డీఈ పర్మిషన్ కావాలని షరతులు విధించారు.ఇలాంటి కఠినమైన నిర్ణయాలతో తమకు తిప్పలు తప్పడం లేదని కిందిస్థాయి ఉద్యోగులు మొత్తుకుంటున్నా రు.ఏదిఏమైనా కొత్తగా తెచ్చిన నిబంధనలతో హెల్పర్లు, లైన్‌మెన్లు సతమతమౌతున్నారు.



'సాహిత్యాభివృద్ధికి కవి సమ్మేళనాలు దోహదం'

నవతెలంగాణ-కోదాడరూరల్

సాహిత్యాభివృద్ధికి కవి సమ్మేళనాలు ఎంతో దోహదపడతాయని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,కవి విశ్రాంత అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా గుంటి రఘునాథస్వామి ఆలయంలో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కవుల కవితలు సమాజాన్ని ఎంతో చైతన్య పరుస్తాయన్నారు. తెలుగు భాష పరిరక్షణకు కవులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పట్టణ ప్రజలకు క్రోధి నామ సంవత్సర ఉగాది శు భాకాంక్షలు తెలిపారు. కవి సమ్మేళనంలో 40 మంది కవులు కవితలు వినిపించారు.అనంతరం కవులను అతిథుల సమక్షంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు కోదాడ రచయితల సంఘం కోశాధికారి ఎస్ఎస్.రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, టీపీసీసీ డెలిగేట్ సీహెచ్. లక్ష్మీనారా యణరెడ్డి,ఆలయ ధర్మకర్త గునుగుంట్లరంగయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, ఆలయకమిటీ సభ్యులు వేనేపల్లి శ్రీనివాసరావు,ఆధారపు మధు,బండారు శ్రీనివాసరావు, ఆలయ పూజారి రాఘవాచార్యులు పాల్గొన్నారు.



ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు ఫలించాలి

- కాంగ్రెస్ ప్రభుత్వంలోని అన్ని మతాలకు గౌరవం
- ఇఫ్తార్ విందు ఇచ్చిన టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు పవిత్రంగా భావించే రంజాన్ పండుగ సందర్భంగా చేసే కఠోర ఉపవాస దీక్షలు ఫలించాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.రంజాన్ పర్వదినాన్ని పురస్కరించకొని మంగళవారం స్థానిక అరాఫత్ మసీదులో ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి మాట్లాడారు. అల్లా ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో తులతూగాలని ఆకాంక్షించారు. వచ్చే ఏడాది అందరిని కలిపి ఒకే చోట ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తరఫున కృషి చేస్తానన్నారు. భారతదేశ సెక్యులర్ దేశమని అన్ని కులాలకు మతాలకు సమానహక్కులు ఉన్నాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని మతాలకు సమాన గౌరవం ఇచ్చిందని కొన్ని పార్టీలు విభజన చేసి మనలను విచ్చిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆ ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉర్దూ పాఠశాలలు, నాలుగు శాతం రిజర్వేషన్‌తో పాటు ముస్లిములను ఆదుకునేందుకు అనేక రకాల చర్యలను చేపట్టిందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో షాదీఖాన నిర్మాణంతో పాటు హజ్ భవనాన్ని ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు షఫీఉల్లా, వెంకన్న, సీనియర్ నాయకులు గట్టు శ్రీనివాస్, ముదిరెడ్డి రమణారెడ్డి, పెద్దిరెడ్డిరాజా, వల్దాస్ దేవేందర్, జ్యోతికర్నాకర్, దొంతిరెడ్డి సైదిరెడ్డి,గోదాలరంగారెడ్డి,పిల్లల రమేశ్‌నాయుడు, స్వామి నాయుడు, సాజిద్,ఇమ్రాన్, ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



స్వార్థం కోసం కాదు.. ప్రజల అభీష్టం మేరకే బీజేపీలోకి

- నేను ఎవరికీ అమ్ముడుపోలేదు
- నల్లగొండ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజుయాదవ్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నా స్వార్థం కోసం పార్టీ మారడం లేదు. ప్రజల అభిష్టం మేరకే నిర్ణయం తీసుకున్న. నాపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారు. నేను ఎవరికీ అమ్ముడు పోలేదు. నమ్ముకున్న వారికి మోసం చేయను. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థులకు దీటుగా నాకు ప్రజలు ఓట్లు వేశారు.నా నెంబర్ సీరియల్ 10లో ఉన్న అన్ని ఓట్లు రావడం నాకు విజయంతో సమానం.కాంగ్రెస్‌అబద్ధపు ప్రచారాలతోనే ఎమ్మెల్యేలుగా గెలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రజలు అన్ని గమనిస్తున్నారని నల్లగొండ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ అన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరేందుకు పిల్లి రామరాజు యాదవ్ మంగళవారం తన అనుచరులతో హైదరాబాద్ బయల్దేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.6 గ్యారంటీలు కాంగ్రెస్ అమలు చేయలేదన్నారు. ప్రజలు బీజేపీ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఒక అహంకారపు ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గద్దదించారన్నారు.నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించారు.రాష్ట్రంలో 17 పార్లమెంట్‌స్థానాలలో బీజేపీ గెలవబోతుందని, నల్గొండలో నా చేరికతో ఆ పార్టీ మరింత బలం చేకూరుతుందన్నారు.మా అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు లక్షల మెజార్టీలో ఉంటుందన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు.నల్లగొండ మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే నా ప్రధాన లక్ష్యం. వచ్చే మున్సిపల్ ఎన్నికలలో నల్లగొండ మున్సిపాలిటీ గెలుచుకొని బీజేపీ జెండా ఎగరవేస్తామన్నారు.



శ్రీ వేదాంత భజన మందిరంలో పంచాంగ శ్రవణం

- హాజరైన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉగాది సందర్భంగా మంగళవారం స్థానిక బొడ్రాయి బజార్‌లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీ సీతా రామకల్యాణ సహిత వసంత నవరాత్రోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన మందిరంపై వేద పండితులు మంత్రమూర్తి శంకర మూర్తి ఆధ్వర్యంలో భక్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు.అంతకు ముందు మందిర ప్రధాన అర్చకులు దరురి సింగారాచార్యులు ఆధ్వర్యం లో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ క్రోధి నామ సంవత్సరము లో ప్రజలు ఇబ్బందులు పడుతారని తెలిపారు. భూకంపాలు, తుఫానులు ఉంటాయని పేర్కొన్నారు.తక్కువ వర్ష పాతం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వము లో అల్లకల్లో ము గా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్ష, కార్యదర్శులు రాచర్ల వెంకటేశ్వర రావు, నకరీకంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్,బి.ఆర్. యస్.నాయకులు మొరిశెట్టి శ్రీనివాసు,ఉప్పల ఆనంద్, మునిసిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్,కౌన్సిలర్ వల్దాస్ సౌమ్య జానీ,లవకుశ, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవాగుణాన్ని అలవాటు చేసుకోవాలి

- సీఐ చరమందరాజు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రధాన రహదారిలో గోపాలపురం గ్రామానికి చెందిన ఆపరంజిసేవా ట్రస్ట్ వారు మజ్జిగ, చలివేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం సీఐ చరమందరాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవాగుణాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. అపరంజి ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన ఈ ఉచిత మజ్జిగ, మంచినీటి కేంద్రం వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి ఎంతో ఉపయోగ పడు తుందన్నారు.ఈ విధమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ వారిని సీఐ అభినందించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బలరాంరెడ్డి,డీఈ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించడం లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించేలా శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉంటుందని కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆకాంక్షించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పండితులు వేద పఠనం, ఆశీర్వదానం, పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంవత్సరంలో వర్షాలు బాగా కురావలని, పంటలు బాగా పండాలని, జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ రంగాల్లో పని చేస్తున్న వారంతా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు. అనంతరం పండితులు క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణం వినిపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌ను కలిసిన జెడ్పీ ఫ్లోర్ లీడర్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ కాంగ్రెస్ కార్యాలయం గాంధీభవన్లో ఉగాది సందర్భంగా, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌ని, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్ కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు ఫసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

బుధవారం | ఏప్రిల్ 10, 2024 | www.navatelangana.com

శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఘనంగా ఉగాది



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా దేవాలయకమిటీ అధ్యక్షులు సుర్కంటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులు, ప్రజలకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ ప్రధానకార్యదర్శి పాశం సంజయ్‌బాబు, సుర్కంటి కనకారెడ్డి, ఉప్పుగుల రమేష్‌గౌడ్, కౌన్సిలర్ కోరగోని లింగస్వామి, తాడూరి పరమేష్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, సిలివేరు శ్రీశైలం, చెవగోని వెంకటేశ్‌గౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, బడుగు మాణిక్యం, కానుగు నర్సింహా, గణేశ్, ఆలయ పూజారి సంతోష్‌శాస్త్రి పాల్గొన్నారు.

స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు

- సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ
- సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ మండలం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని, కానీ పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పరిశ్రమ యాజమాన్యాలు ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను పిలిపించుకొని స్థానికులకు మొండిచేయి చూపిస్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ్మ అన్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జాహంగిర్ గెలుపు కోరుతూ మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలో ఆయన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు దక్కాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థి సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న జాహంగిర్ గత 35 సంవత్సరాలుగా అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తూ పనిచేసిన చరిత్ర ఆయనది అని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన అనేక కూలి భూమి పోరాటాలలో పాలుపంచుకున్నాడని నిర్వాసితుల సమస్యలపై కూడా పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాన్ని నిర్వహించిన చరిత్ర ఉందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమైన వైద్య కళాశాల ఎయిమ్స్ ప్రారంభమై ఐదు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ పూర్తిస్థాయిలో వైద్యం అందే పరిస్థితి లేదని ఇందుకు స్థానికంగా ఉన్న ఎంపీ నిర్లక్ష్యమే అని అన్నారు. సిపిఎం పార్టీ అభ్యర్థి గెలిచినట్లైతే ఎయిమ్స్ లో పూర్తిస్థాయిలో అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా పార్లమెంట్లో గొంతు ఎత్తి మాట్లాడి నిధులు తెచ్చి దాంట్లో ముందు ఉంటారని తెలియజేశారు. అలాగే ఈ ప్రాంత సాగు త్రాగు నీరు సమస్య పరిష్కారం కావాలన్నా మూసి జల కాలుష్యం పోవాలన్న ఒక్కసారి సీపీఐ(ఎం) కు



ప్రజల అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యాధర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, టంటం వెంకటేష్, మాజీ మండల కార్యదర్శి బండారి శ్రీరాములు, నాయకులు ఓవల్దాస్ హరికృష్ణ, మంద కిరణ్ కుమార్, మంద రామస్వామి, మంద శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.



రాజపేటవాసికి డాక్టరేట్ పట్టా

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రానికి చెందిన విద్యుత్ శాఖ ఏఈ బల్ల చంద్రశేఖర్(లేట్), భవానిల కుమారుడు బల్ల అచ్యుత్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మంగళవారం బల్ల అచ్యుత్ పెదనాన్న రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్ విలేకరులకు వివరాలు తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల నుండి బల్ల అచ్యుత్ ఎంబిబిఎస్ పట్టా అందుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. రాజపేట మండలంలోని ప్రతినిధులు నాయకులు జర్నలిస్టులు అచ్యుత్‌ను అభినందించారు.



ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఉగాది పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం, యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం నూతన పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ భగవంతుని ఆశీర్వాదం ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.

ఇఫ్తార్ విందులో ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్

నవతెలంగాణ-తుర్కపల్లి

మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్ హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు ,ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్



తూటి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు గడ్డమీది నరసింహ తలారి మాతయ్య నాగరాజు, వెంకటేష్ కళాకారులు ఎండి జహంగీర్ పాల్గొన్నారు.



శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ రమణగోని శంకర్ ఆధ్వర్యంలో వేద పండితులతో ఉగాది పంచాంగ పఠనంగావించారు. అనంతరం ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసోజు బిక్షమచారి, కడారి అయిలయ్యయాదవ్, పిల్ల బుచ్చయ్య, ఇటుకల దామోదర్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్, నర్సింహా, అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, కొండాపురం దుర్గయ్య, తొర్పునూరి నర్సింహాగౌడ్, భాస్కర్, శేఖర్‌రెడ్డి, బోసి కృష్ణ, రంగయ్య గణేశ్, యాదిరెడ్డి పాల్గొన్నారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయున్ని తొలగించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్‌కుమార్

నవతెలంగాణ-గుండాల

విద్యాబుద్దులు నేర్పాల్సిన పిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు అండెం మాధవరెడ్డిని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొంత కాలంగా గుండాల మండల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అఘాయిత్యాలు ఆలస్యంగా వెలుగులోకి రావడం జరిగింది. విద్యా బుద్దులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు చిన్న పిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తించిన తీరు సభ్య సమాజాన్ని కలచివేసిందని అన్నారు. చాక్లెట్ ఆశ చూపి పిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తించిన మాధవ రెడ్డి పైన ఫోక్సో కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం కాదని, డీఈఓ ఎంఈఓలు తక్షణమే స్పందించి అతన్ని విధుల నుంచి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. నిత్యం విద్యాసంస్థలలో అధికారుల పర్యవేక్షణలోపం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. తక్షణమే డీఈవో, ఎంఈఓ జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో పరిశీలన చేసి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాలు కూడా నిర్వహించాలని అన్నారు.



గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-రాజపేట

మండలంలో ముస్లిం సోదరులకు సోమవారం రాత్రి గౌటే ఫౌండషన్ ఆధ్వర్యంలో గౌటే పద్మ లక్ష్మణ్‌లు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమములో థాయబ్ అలీ, ఫయాజ్ గోర్మియా, అషు, సలావుద్ధియన్, ఐమద్ పాషా, జాంగీర్, టూకీర్, జంగీర్, అంకతి బాలయ్య రేగు సిద్దులు, మాడిశెట్టి సురేష్, పెంట రమేష్, గౌటే బాల్‌రాజ్, వరిమడ్ల కనకయ్య పూసా అశోక్, కోయ బాలరాజు,గుర్రం శ్రవణ్, మహిపాల్, వంశీ అరుణ్, అంజి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఉగాది పచ్చడి, భక్షాలు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపల్ కేంద్రంలోని కచ్చీరు వద్ద భవానీ యూత్ ఆధ్వర్యంలో కీ.శే. చెరుకు నర్సింహాగౌడ్-లలిత దంపతుల స్మారకార్థం వారి కుమారుడు చెరుకు శివకుమార్‌గౌడ్ ఉగాది పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన పచ్చడి, భక్షాలను గౌడసంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్‌తో కలిసి పంపిణీచేశారు. ఈ సందర్భంగా శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ల మురళి, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్, పోలోజు శ్రీనివాస్‌చారి, గుర్రం వెంకటేశ్, ఉప్పల కృష్ణమూర్తి, వరగంటి రాజేందర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, మారుపాక శ్రీశైలం, చింతకింది శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌యాదవ్, బొంగు బాబు, ఎరుకల నరేశ్, కొండ రాజు, శివ, సామ్రాట్, రామ్‌చరణ్, వినీత్ పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసత్వంతో ఎన్నికల బరిలో జహంగీర్

- జహంగీర్ గెలిపే లక్ష్యంగా పనిచేస్తున్న సీపీఐ(ఎం) శ్రేణులు
- సోషల్ మీడియాలోనూ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ సాయుధ పోరాట వీరులు రావినారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, సుశీల, ఎర్రెడ్డి నరసింహారెడ్డి, వారసత్వ పటిమను పునికి పుచ్చుకొని, భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా, 35 సంవత్సరాలుగా ప్రజల మధ్యలో నిలిచి, ప్రజల నాడిని, మదిలో మలచి తనకున్న అనుభవాన్ని అంతా రంగరించి ,భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థిగా నిలిచిన ఎండి జహంగీర్ ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకి ఎన్నికల రణరంగంలో వణుకు పుట్టిస్తున్నాడు. తన ప్రచారం తీరు నిశబ్ద విప్లవం, ఎక్కడ ఆర్భాటం లేదు. చాప కింద నీరులా సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ కొరకు పార్టీ శ్రేణులు శక్తి వంచన లేకుండా ప్రచారం చేస్తున్న తీరు, జహంగీర్ గెలుపు కోరుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం వ్యాప్తంగా, అసెంబ్లీల వారిగా చేపట్టిన ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశాలు సభలు విజయవంతం అయ్యాయి. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, ఎస్ వీరయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు తీగల సాగర్, మల్లు లక్ష్మి, కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మండల ,పట్టణ పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు ముందుండి చేస్తున్న ప్రచార తీరు, ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు గట్టి పోటు ఇస్తున్నయి. సోషల్ మీడియాలో గత ఎన్నడు లేని విధంగా సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) సోషల్ మీడియా కమిటీ సభ్యులు ఫేస్బుక్, వాట్సాప్, ట్విట్టర్ లలో పార్టీ సభ్యులు, సోషల్ మీడియా కమిటీ సభ్యులు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ పట్టిన ప్రజా పోరాటాలు , రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో అత్యధిక



మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా, సర్పంచిగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు వివరిస్తూ, ప్రజల మదిలో నిలిచేలా విస్తృతంగా ప్రచారం చేపట్టారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్, చేర్యాల, జనగామ, పాలకుర్తి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) ప్రచారం రూపం ఊపు అందుకుంది. ఆయ ప్రాంతాల వారీగా సమస్యల పరిష్కారం కొరకు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జాంగిర్ పనిచేస్తాడని పార్టీ నేతలు గంటా పదంగా చెబుతున్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కరించుకుంటూ యాదాద్రి భువనగిరి జిల్లాలో భూనాది గాని కాలువ, బస్వాపూర్ ప్రాజెక్ట్, గంధమల రిజర్వాయర్ నిర్మాణం, ఉద్యోగ యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యంగా పనిచేస్తానని పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ప్రజలకి హామిహిస్తున్నారు. రానున్న రోజుల్లో పార్లమెంటు ఎన్నికల క్షేత్రంలో మరింత పదును పెట్టి పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించనున్నారు.



అందరికీ శుభాలు కలగాలి : ఎమ్మెల్యే బీర్ల

నవతెలంగాణ-రాజాపేట

శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అందరికీ శుభాలు కలిగి అందరూ బాగుండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా ద్వారా విలేకరులతో మాట్లాడారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని కోరుతూ తెలుగు నూతన సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులకు అంతా మంచి జరగాలని అలాగే సకల వృత్తులవారు సబ్బండ వర్గాలు ఆనందంగా ఉండాలని, పల్లెలు పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని రాష్ట్ర ప్రజలకు ఆకాంక్షించారు.



రోడ్డు ప్రమాద బాధితున్ని పరామర్శించిన హరిశంకర్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మోటకొండూర్ మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం కుమారుడు బుగ్గ సిద్ధార్థ రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ మంగళవారం పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోని, మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మూటకొండూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు బొట్ల యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి క్రిష్ణ, బుగ్గ పర్వాతాలు తదితరలు పాల్గొన్నారు.

అమ్మాయిలకు రక్షణలేకుండా పోతోంది

- ఆలిండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి

నేటి సమాజంలో ఆడపిల్లలుగా పుట్టడమే పాపమైపోయిందని, అమ్మాయిలకు ఎక్కడా రక్షణ లేకుండా పోయిందని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అమ్మాయిలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయన్నారు. కామాందుల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు సైతం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆయన ఆరోపించారు. గత ఏడాది కాలంగా అభం శుభం తెలియని అమాయక పిల్లలపై ప్రధానోపాధ్యాయుడే కాటేస్తుంటే మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు ఏం పర్యవేక్షణ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పిల్లల హక్కుల పరిరక్షణ కోసం, నెల నెలా లక్షల రూపాయలు వేతనాలు తీసుకుంటూ పిల్లల హక్కుల్ని భంగం చేస్తున్నారని ఆయన అన్నారు. గుండాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధవరెడ్డి చేసిన అఘాయిత్యానికి మొత్తం ఉపాధ్యాయ లోకం తలదించుకుని, సభ్య సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భువనగిరిలో పరీక్ష రాస్తున్న సమయంలో ఓ లెక్చరర్ అసభ్య ప్రవర్తన, చౌటుప్పల్‌లో తల్లిదండ్రుల వద్ద ఆదమరచి నిద్రపోతున్న చిట్టితల్లిని ఎత్తుకెళ్లి ఓ కామాంధుడు తన కోరిక తీర్చుకోవడం, గుండాలలో విద్యాబుద్దులు నేర్పి సమాజంలో తల ఎత్తుకొని నిలబడేలా చేయాల్సిన గురువే, ఆ చిన్నారులతో తన కోరికలు తీర్చుకునే ఘటనలు చూస్తుంటే, పిల్లలను చదువులు మాన్పించి, బాల్యవివాహాలు చేసి బాధ్యత తీర్చుకోవడమే మంచిదని తల్లిదండ్రులకు భావన కలుగుతుందని ఆయన అన్నారు. మైనర్ బాలికలపై అత్యాచారాలకు పాల్పడినా, వారితో అసభ్యంగా ప్రవర్తించినా, నిందితులకు ఉరిశిక్షే సరియైన శిక్ష అని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



'భాగవతాలు మన సంస్కృతీ మార్గదర్శకాలు'

నవతెలంగాణ-చౌటుప్పల్

మన తెలుగు భారత భాగవతాలు మన సంస్కృతి మార్గదర్శకాలని శ్రీ భావనారుషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం సందర్భంగా విద్యార్థినులకు పద్య తరంగిణి, తెలుగు భాష మాధుర్యంపై సదస్సు, ప్రకృతిని ప్రేమిద్దాం అనే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబర్చిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ సరోజ, ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళిగౌడ్‌తో కలిసి బహుమతులు అందజేశారు. అనంతరం బడుగు శ్రీరాములు, పాలకుర్ల మురళిగౌడ్‌లను శాలువాలతో సన్మానించారు. జేతలుగా కీర్తన, శివాని, స్రవంతి, అక్షయ, శ్రీజ, శృతి, కల్పన, కార్తీక, హేమ, మనస్వి ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం ఏప్రిల్ 10.2024 www.navatelangana.com

శ్రీ మత్స్యగిరి ఆలయంలో పంచాంగ శ్రవణం

నవతెలంగాణ-వలిగొండ రూరల్


మండలపరిధిలోని వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని మంగళవారం ధృవమూర్తికి నవ కలశ స్నాపనం, విశేష అలంకరణ, సుదర్శన హోమం, శ్రీ స్వామివారి కళ్యాణం, పంచాంగ శ్రవణం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఆలయ కార్య నిర్వహణాధికారి, విద్యుత్ శాఖ ఏఈ మచ్చేందర్, ఆలయ అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



తాటిచెట్టు పై నుంచి కింద పడి గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీలోని బాబాసాహెబ్ గూడెంకు చెందిన భూపతి చిన్న మదర్ (62)రోజువారి మాదిరిగా తాటిచెట్టు ఎక్కేందుకు వెళ్లి మంగళవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం నకిరేకల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం నాలుగున్నర గంటలకు మృతి చెందాడు.మృతునికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృత దేహాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ కొండా శ్రీనివాస్‌గౌడ్, గీత సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



చెర్వుగట్టులో పంచాంగం శ్రవణం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఉగాది పర్వదినం పురస్కరించుకొని మండలపరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి అమ్మవారు గుడి దగ్గర పంచాంగం శ్రవణం చేశారు. తదుపరి స్వామి వారి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ అర్చకులు రాంబాబు శర్మ మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, రేగట్టి నరసింహారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.. అదేవిధంగా మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణం నిర్వహించారు.

నకిరేకల్ : శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఐశ్వర్య సాయి మందిరంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం బ్రహ్మశ్రీ నోరి కోదండరామశర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉగాది పంచాంగ శ్రవణం వల్ల గంగానదిలో స్నానం చేస్తే లభించేటంత ఫలితం వస్తుందని చెప్పారు. ఆదాయ వ్యయాలను చక్కగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, ఉపాధ్యక్షులు తోనుపునూరి సునీత శ్రీనివాసు, బాణాల రామ్ రెడ్డి, నోముల గోవిందరాజు, తోనుపునూరి తులసిరాంబాబు, వలిశెట్టి స్వప్న, బండారు వేణుగోపాల్, దాచేపల్లి గోదాశ్రీనివాస్, దేవరశెట్టి మధుసూదన్, కూరెళ్ల శ్రీనివాస్, పిల్లమర్రి శ్రీనివాసు సునీత బ్రహ్మదేవర వేణు, దుర్గి మురళీధర్ శర్మ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో...



మఠంపల్లిలో...



నకిరేకల్‌లో..

చండూరు : క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. మొదట పంచాంగపూజ నిర్వహించిన పండితులు శ్రీ చెరివెళ్లి హరికిషన్ శర్మ పంచాంగములోని రాశి ఫలాలను, దేశ రాష్ట్ర కాలమాన పరిస్థితులను చదివి వినిపించారు. అనంతరం హరికిషన్ శర్మతో పాటు పాల్గొన్న పండితులు ప్రవీణ్ శర్మ, అజయ్ శర్మ, సత్యనారాయణ, వెంకటేశ్వర్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మెన్ కోమటి వీరేశం, దేవాలయ కమిటీ చైర్మెన్ రావిరాల నగేష్, పద్మశాలి సంఘం అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు గుర్రం బిక్షమయ్య , పులిపాటి ప్రసన్న, జూలూరు అంజనేయులు, పున్న ధర్మేందర్, గంజి శ్రీనివాసులు, గంజి యాదగిరి, తిరందాసుగోపాల్, చిలుకూరి రామ్మూర్తి, చెరుపల్లి అంజయ్య, చిట్టిప్రోలు వెంకటేశం, పులిపాటి గోపయ్య చెరుపల్లి కృష్ణయ్య, ఏలి సుధాకర్,కోమటి ఓంకారం, తిరందాసు గోపాల్, రాపోలు వెంకటేశం, ఆనందపు వీరేశం, కలిమికొండ మహేష్, మార్కండేయ యువజన సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు గంజి గంగాధర్, అశోక్, చిరంజీవి, రవికుమార్, మణికంఠ చిట్టిప్రోలు మహేష్, గంజి భిక్షం పాల్గొన్నారు.

మఠంపల్లి:శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రంలో మంగళవారం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా శాస్త్రోక్తంగా స్వామి వారికి అభిషేకములు, ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం పంచాంగ శ్రవణం, గరుడ సేవ కార్యక్రమాలు చేపట్టారు.ఈకార్యక్రమంలో దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చైర్మెన్ చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ అర్చకులు, సిబ్బంది, మట్టపల్లి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్ర కమిటీసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



చండూరులో...

కవిత్వానికి మూలం విద్య



- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

కవిత్వానికి మూలం విద్య అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో మంగళవారం సామాజిక కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వల్ల అసమానతలు పెరిగి పేద వర్గాల వారు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని, కాబట్టి నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు... అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున. పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవితా సమ్మేళనంలో అనేక మంది కవులు సమాజంలో విద్య విలువను తెలియజేశారు. అందరికి విద్యను అందించడం ద్వారానే సమాజంలో అసమానతలు జరగకుండా ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం క వులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావా రవి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, రాజశేఖర్ రెడ్డి నలపరాజు వెంకన్న, ప్రముఖ కవులు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కృష్ణ కౌండిన్య, మునాసు వెంకన్న, బైరెడ్డి కృష్ణారెడ్డి, వల్లాల పరంధాములు, బోధనపు నర్సిరెడ్డి, పెరుమాళ్ళ ఆనంద్, కత్తుల శంకరయ్య, పద్మజ, భద్రయ్య, హరిందర్, బండారు వెంకట్, సాగర్ల సత్తయ్య, గేర నరసింహ్మా పాల్గొన్నారు.



ముస్లిం సోదరులకు ఇఫ్తార్‌విందు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని మసీదులో మంగళవారం సాయంత్రం ముస్లిం సోదరులకు సీపీఐ(ఎం) గుండ్రాంపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగన్నారు.దేశ సమైక్యత, సమగ్రతను కాపాడడం కోసం హిందూ ముస్లిములు అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని ఈ దేశా లౌక్యవాదాన్ని సాటాలని, మహ్మద్ ప్రవక్త ప్రవచనాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని హితవు పలికారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, జోగు లక్ష్మయ్య, మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్, గ్రామపెద్దలు పానుగుల్ల వెంకటేశం, పంతంగి వెంకటేశం, బోడిగె యాదయ్య, ముస్లిం సోదరులు మొహమ్మద్ గాలీబ్, వాజీద్, గాలీబ్ బాబా, ఉస్మాన్, హన్ను యూసుఫ్, అక్బర్, మాజీద్, సాజీద్, సోహెల్, గాలీబ్, అబ్దుల్, ఆసీఫ్, బుజ్జు, అదిల్, ఆబేద్, ఆమేర్, ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని 8వవార్డు అనంతారంలో మంగళవారం ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని మున్సిపల్‌చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులను నమ్మకుండా ధాన్యాన్ని శుభ్రం చేసుకుని తాలు లేకుండా చేసి నాణ్యమైన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర పొందాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటా రూ.2203 రూపాయలకు గాను కామన్ గ్రేడ్ ధాన్యానికి క్వింటా రూ.2183 మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాచేపల్లి వెంకన్న, కౌన్సిలర్ భాస్కర్‌నాయక్,వీరునాయక్,తిరుమణి యాదగిరి, సుంకరిలక్ష్మణ్, మొగుళ్ళజితేందర్,కారుపోతుల యాదగిరి,నర్సయ్య, మాదవెంకన్న, కన్నెబోయినసాయిలు, కడమంచి శ్రీను, కళ్లెం శ్రీను, యాదగిరి,రంగు అంజయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఉగాది పచ్చడి పంపిణీ చేసిన కురుమలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

ఉగాది పండుగ సందర్భంగా కురుమ కులస్తులందరు కులదైవం బీరప్పదేవాలయం దగ్గర దేవుని సన్నిధిలో ఉగాది పచ్చడి చేసి గ్రామములో అన్ని కులాల వారికి డోలు వాయిద్యాలతో ఉగాది పచ్చడ్ల పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల శాఖ అధ్యక్షులు తుప్పతి కృష్ణమూర్తి, మరాటి కుమారస్వామి అధ్యక్షుడు మరియు బండి పెద్ద కుర్మా నాగులపల్లి సోమయ్య, నాగులపల్లి దేవగిరి మరియు నాగులపల్లి రమేష్, అసర్ల బీరుమల్లు, ఆసర్ల మల్లు స్వామి, అసర్ల వీరమాల్లు గుడుగుండ్ల రాములు, కురుమ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అనిల్

నవతెలంగాణ-హాలియా

ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మొండె అనిల్ కుమార్ యాదవ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం ఇచ్చినందుకు తన ఎన్నికకు సహకరించినటువంటి జిల్లా బీజేపీ అధ్యక్షులు వర్షిత్ రెడ్డికి, నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాల నివేధిత శ్రీధర్ రెడ్డికి నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకట్ రెడ్డికి బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ చెన్ను వెంకటనారాయణ రెడ్డికి రాష్ట్ర నాయకులు కొంపల్లి శ్రీనివాస్‌కి ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించడమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజాపేట



రాజాపేట పట్టణ కేంద్రానికి చెందిన సామల దత్తు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి గౌట్టే ఫౌండేషన్ నిర్వాహకులు గౌటే పద్మ లక్ష్మణ్ దంపతులు యాభై కేజీల బియ్యం మంగళవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి సురేందర్, అంకతి చంద్రమౌళి, సున్నం బట్టి రాజు, వరిమడ్ల కనకయ్య, దోమల శ్రీశైలం, దోమల పాండు, వరిముడ్ల కనకేష్, ఎర్రబాబు, దోమల ఆంజనేయులు, గౌట్టి కృష్ణ, మామిడి రాజు, పూస రాజు, గౌటే అరుణ్, గౌటే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూర్ (ఎం)

ఉగాది నూతన తెలుగు సంవత్సర ప్రారంభం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో షెడ్ రుచులతో కూడిన పానకం, తీపి పదార్థాలను తీసుకొని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ఉగాది వేడుకలను ప్రజలు జరుపుకున్నారు. అనంతరం పూజారులు చంద్రశేఖర శాస్త్రి, గంగాధర్ లు పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితఇంద్రారెడ్డి దేవాలయ కమిటీ చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్ పిఎసిఎస్ జిల్లా శేఖర్ రెడ్డి మాజీ సర్పంచులు జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, యాస బుచ్చిరెడ్డి గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య గౌడ్ నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి,రాచమల్ల సత్తయ్య యాస ఇంద్రారెడ్డి, నాతి రాజు,మల్లేశం , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



భక్తులతో నిండిపోయిన సాయిమందిరం

నవతెలంగాణ-రాజపేట

అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. భక్తులతో సాయిమందిరం నిండిపోయింది. శ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. ఈ కార్యక్రమంలో బెజగం శేఖర్, ఆడెపు శేఖర్, బీర్రు భాగ్య లక్ష్మి, చామకూర భద్రయ్య, పబ్బోజు రాధమ్మ, కటకం లక్ష్మణ్, కునూరు భిక్షపతి, ఉప్పల స్వప్న, బల్ల దామోదర్, బచ్చలి సత్యం, అనిత,రంగ నర్సింలు, నారిశక్తి మహిళలు పార్వతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. రాజపేటకు చెందిన దాత వితరణ శీలి మంచాల భద్రయ్య కవిత పుణ్య దంపతులు, కుమారులు మంచాల పవన్, ప్రణీత, హవీష్, మంచాల ప్రణయ్ సుస్మిత కుటుంబ సభ్యులు ప్రసాదం పంపిణీ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

బుధవారం ఏప్రిల్ 10 . 2024 www.navatelangana.com

నేటితరం నాయకులకు ఆదర్శం నర్రా



నవతెలంగాణ-కట్టంగూర్

నేటి తరం నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఆదర్శవంతమైన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నర్రా రాఘవరెడ్డి అని ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు అన్నారు. మంగళవారం నర్రా రాఘవరెడ్డి తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జీవిత కాలం పాటు పనిచేసిన రాఘవరెడ్డి నిజాయితీ, నిబద్ధతతో నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జాల రమేష్, కట్ట బక్కయ్య శాఖ సభ్యులు చెరుకు రమేష్, చెరుకు శ్రీను,పాడిచేటి లింగ రాజు, వెంకన్న, పల్స రాజు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-కేతేపల్లి

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి పండుగకు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకున్నట్లయితే మానసిక ప్రశాంత లభిస్తుంది అన చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడివాడ గ్రామం మాజీ సర్పంచ్ ఎస్కె లతీఫ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డేంజర్ బెల్స్ మోగిస్తున్న రిజర్వాయర్లు !

- డెడ్‌స్టోరేజీకి చేరుకున్న నీటిమట్టం
- పొంచి ఉన్న తాగునీటి గండం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాలకు తాగునీటిని అందించిన నాగార్జునసాగర్ అడుగంటుతోంది.దీంతో నాగార్జునసాగర్‌లో ప్రమాదకర స్థాయి డెడ్‌స్టోరేజీకి నీటినిల్వలు పడిపోతుండడంతో డేంజర్ బెల్స్‌ను మోగిస్తోంది.సాగర్ కృష్ణాజలాలపై ఆధారపడిన హైదరాబాద్ జంట నగరాలు, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి గండం పొంచి ఉంది.తెలుగు రాష్ట్రాల వరప్రదాయినిగా ఉన్న నాగార్జునసాగర్ తీవ్ర వర్షాభావంతో వట్టిపోయింది.ఆశించిన స్థాయిలో వర్షాలు లేక సాగర్ నిండుకుంటోంది.దీంతో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఖరీఫ్, రబీ సీజన్‌లో ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించింది. మరోవైపు వేసవి కాలం ప్రారంభం కావడంతో సాగర్ కృష్ణా జలాలపై ఆధారపడిన హైదరాబాద్ జంట నగరాలు, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో నీటి మంచినీటి ఎద్దడి తీవ్రమవుతోంది.



డెడ్ స్టోరేజీకి చేరుకున్న నీటిమట్టం

590 అడుగుల గరిష్ట నీటిస్థాయి మట్టం కలిగిన నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 511 అడుగుల నీటిమట్టంతో 133.7 టీఎంసీల నీరు ఉంది. సాగర్ డెడ్‌స్టోరేజీ 510 అడుగులు 131 టీఎంసీలుగా నిర్ణయించడం జరిగింది.అయితే డెడ్‌స్టోరేజీ కేవలం మూడు అడుగుల దూరంలోనే ఉంది సాగర్ డ్యామ్. దీంతో నాగార్జునసాగర్‌లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.గతేడాది ఇదే సమయంలో 528.30 అడుగులతో 164 టీఎంసీల నీరు ఉంది.గత ఏడాదితో పోల్చితే నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో 31 టీఎంసీల నీటి లభ్యత తక్కువగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరుకుంటోంది.

తాగునీటికి కటకట

నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి హైదరాబాద్ జంటనగరాలు ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి సరఫరా జరుగుతోంది. నాగార్జునసాగర్ ఎడమకాలువ ద్వారా ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ ద్వారా తాగునీటిని అందిస్తున్నారు.సాగర్ రిజర్వాయర్ బ్యాక్‌వాటర్ నుంచి పుట్టంగండి వద్ద ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతలపథకం ద్వారా రెండు మోటార్లతో 900 క్యూసెక్కుల నీటిని అక్కంపల్లి రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తున్నారు.ఇక్కడి నుంచి జంట నగరాలకు 550 క్యూసెక్కులు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 597 గ్రామాలకు రోజుకు 25 క్యూసెక్కుల తాగునీటిని సరఫరా చేయాల్సి వస్తోంది.ప్రస్తుతం నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉండడంతో తాగునీటికి ప్రమాదం పొంచి ఉంది.సాగర్ నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరువలో ఉంది.డెడ్ స్టోరేజీకి ఎగువన ఉన్న కేవలం రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రస్తుతం అయితే ఏప్రిల్ నెల వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రిజర్వాయర్లలో తాగునీటికి సరిపడా నీరు ఉంది. మే, జూన్, జూలై మూడు నెలలకు తాగునీటికి కటకట ఏర్పడే పరిస్థితి ఉంది.

జీరో లెవల్ నుంచి పుట్టంగండి వద్ద పంపింగ్...

హైదరాబాద్ జంట నగరాలకు మంచినీటి సరఫరాను ప్రస్తుతం పుట్టంగండి ఎత్తిపోతల పథకం ద్వారా జరుగుతోంది.510 అడుగుల డెడ్ స్టోరీకి దిగవకు నీటిమట్టం పడిపోతే పంపింగ్ కష్టమే అవుతుంది. నీటి మట్టాలు 510 అడుగుల దిగువనకు చేరినప్పుడు బ్యాక్ వాటర్ వద్ద జీరో పాయింట్ నుంచి డ్రెడ్జింగ్ ప్రక్రియతో భారీ మోటార్లతో పంపింగ్ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు 1450 కోట్ల రూపాయలతో సుంకిశాల వద్ద మూడోదశ పైపు



పనులు కూడా కొనసాగుతున్నాయి. మంచినీటి ఎద్దడిని నివారించేందుకు అత్యవసర పనులను చేపడుతున్నారు.మరోవైపు ఏపీ తాగునీటి అవసరాలకు ఐదు టీఎంసీల నీటిని కుడి కాలువ ద్వారా విడుదల చేస్తున్నారు. దీంతో రెండు రోజుల్లో డెడ్ స్టోరేజ్ కి చేరుకునే ప్రమాదం ఉంది. భవిష్యత్ అవసరాలకు శ్రీశైలం, జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకునే అవకాశం కూడా లేదు. ఇప్పటికే ఆ రెండు ప్రాజెక్టులు వట్టిపోయి ఉన్నాయి. మరో మూడు నెలల పాటు తాగునీటి అవసరాలు ఎలా తీర్చుకోవాలని దానిపై అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

డెడ్ లెవెల్‌కు చేరువలో శ్రీశైలం జలాశయం

అటు నంద్యాల జిల్లా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సాగు,తాగునీరందించే శ్రీశైలం జలాశయం ఇప్పుడు నీటి నిల్వలు తగ్గిపోయి వెలవెలబోతుంది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అవసరమైన 215 టీఎంసీలకు గాను..ఇప్పుడు మిగిలింది 34 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక ఈ ఎండాకాల సీజన్‌లో రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాలసిన పరిస్థితి ఏర్పడనుంది.

శ్రీశైలం పూర్తి స్థాయి సామర్థ్యం 215 టీఎంసీలు

శ్రీశైలం జలాశయంలో గతేడాది ఏప్రిల్ 9 ఇదే సమయానికి 805.80 అడుగులుగా 31.9380 టీఎంసీ నీరు ఉంది. అయితే ప్రస్తుతం నీటిమట్టం 810.70 అడుగులుగా ఉంది.శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. కాగా ప్రస్తుతం 809.90 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 34.2438 టీఎంసీలుగా నమోదైంది.అయితే శ్రీశైలం జలాశయం ప్రస్తుతం నీరులేక అడుగంటిపోయింది.

కోమటిరెడ్డి బ్రదర్స్‌పై అవాక్కులు చవాక్కులు చేస్తే సహించం

నవతెలంగాణ-చండూరు

కోమటిరెడ్డి బ్రదర్స్‌పై కొందరు బీఆర్ ఎస్ నాయకులు వారి రాజకీయ ప్రస్థానం తెలియకుండా అవాక్కులు చవాక్కులు చేస్తున్నారని, వారిని సహించేది చేయలేదని కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడారు భువనగిరి ఎంపీగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉన్నప్పుడు భువనగిరి, నియోజకవర్గాలకు ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. కొందరు ఆయన వల్ల లబ్ది పొందినప్పటికీ హామీలు మర్చిపోవడం సిగ్గుచేటన్నారు.మండలంలో అభివృద్ధి పనులు ఆగిపోయాయి అని చెప్పడం, కోమటిరెడ్డి బ్రదర్స్ పట్టించుకోవడంలేదని కొందరు గిట్టని వాళ్లు అపోహాలు చేస్తున్నారని , వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు.మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రోడ్డువిస్తరణ పనులు చేపట్టమని చెప్పారని గుర్తు చేశారు.ఎప్పుడు కూడా పనులు ఆపవద్దని చెప్పలేదన్నారు. ఎలక్షన్ తర్వాత మునుగోడు నియోజకవర్గం అంత అభివృద్ధి పనులో పరుగులు పెడుతుందన్నారు.నియోజకవర్గానికి నెంబర్-1 స్థాయిలో ఉండే విధంగా చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు.2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి కరోనా టైం కష్టకాలంలో మునుగోడు నియోజకవర్గం అంతా నిత్యావసర సరుకుల పేరుతో ఎంతోమంది పెద ప్రజలను ఆదుకున్నారన్నారు.తనని అడిగి తే ఎంతో కొంతసాయం చేసే గుణం ఉన్న వ్యక్తి అని అన్నారు. వారిపై దుష్ప్రచారాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో కావలి ఆంజనేయులు,దోటి చంద్రశేఖర్‌యాదవ్, కోడి శ్రీనివాసులు,ఎంపీటీసీ పల్లె వెంకన్న, కోడి గిరిబాబు,సాపిడి రాములు, గండూరిజనార్ధన్, కలిమికుండా జనార్ధన్, భూతరాజు వేణు ,నల్లగంటి మల్లేష్, భూతరాజు ఆంజనేయులు, బొమ్మరగోని సైదులు,తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఏ గ్రేడ్‌లో కొనుగోలు చేయకుంటే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తాం

- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల వ్యాప్తంగా పండించిన పంటను ఏ గ్రేడ్‌గా కొనుగోలు చేయాలని లేకుంటే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జిబ్లాక్ పల్లి గ్రామంలో గల ధాన్యం కొనుగోలు సందర్శించి కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులారా మండలంలోని 90 శాతం మూసి నీటి పుణ్యమా అని కరువు కనబడకుండా పంటలు పండుతున్నాయి కానీ మూసి పుణ్యమే నేడు మన మండల రైతాంగానికి శాపంగా మారింది ప్రభుత్వం ప్రకటించిన ధాన్యానికి మద్దతు ధర ఏ గ్రేడ్ గా ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర మొత్తంలో ఎక్కడ లేని విధంగా పోచంపల్లి మండల రైతాంగానికి మాత్రమే వరి ధాన్యానికి బి గ్రేడ్ గా పరిగణలోకి తీసుకొని రైతులను గత ప్రభుత్వం దోపిడీ చేసింది ఇప్పటికైనా రైతాంగం మేలుకొని ఈ ప్రభుత్వం మన మండలంలోని బి గ్రేడ్గా కాకుండా ఏ గ్రేడ్‌గా పరిగణలోకితీసుకొని తగిన మద్దతు ధర ఇవ్వాలని అదేవిధంగా 500 రూపాయల చొప్పున బోనస్ ఈ పంట నుండి అమలు చేయాలని దీనితో పాటు ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకి ఇంక రైతు బంధు డబ్బులు పెండిగ్ లో ఉన్నాయి వెంటనే పెండింగ్ లో రైతుబంధు డబ్బులను రైతు ఖాతాలో జామ జమచేయాలి ఈ పంట ఏ గ్రేడ్గా కొనుగోలు చేయని యెడల మండలంలోనీ రైతు సోదరులారా ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తాం అని అన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు పగిళ్ల లింగారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు రైతులు సామజంగారెడ్డి. సత్తిరెడ్డి పద్మారెడ్డి పండురెడ్డు మల్లారెడ్డి దయాకర్ రెడ్డి రాంరెడ్డి తదిరులు పాల్గొన్నారు



ఉగాది పల్లె ప్రకృతి పండగ వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలం మరియు పట్టణంలో ఉగాది పల్లె ప్రకృతి పండగ వేడుకలు ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మామిడి వేప తోరణాలతో ఇళ్లను అందంగా ముస్తాబు చేసి ఉగాది క్రొధి నామ సంవత్సర పండగ వేడుకలు జరుపుకున్నారు. ఈ ఏడు వేప చెట్లకు వేప పూత లేకపోవడంతో, వేప చిగురు కలిపి, మామిడి, బెల్లం,కొబ్బరి పదార్థాలతో చెడు రుచులతో ఉగాది పచ్చడి చేశారు. యువజన సంఘాల సభ్యులు పచ్చడి చేసి ప్రజలకు పంచారు గృహీనులు భక్షాలు తీపి వంటలు చేశారు. ఉదయం నుండే దేవాలయాలు శ్రీ కనకదుర్గ ఆలయం, శ్రీ రంగనాయక ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, శివాలయం, రామాలయాలను, సంతోషిమాత ఆలయం, సాయిబాబా ఆలయం భక్తులు దర్శించుకున్నారు. మండలంలోని కొలనుపాక సోమేశ్వరాలయం, జైన దేవాలయం, సోమేశ్వరాలయంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఉగాది పండుగ వేడుకలు నిర్వహించారు. భక్తులకు ఆలయాల అర్చకులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఆలేరు ద్వారక నగర్ లోని భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ భజరంగ్ యూత్ సభ్యులు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. శివాలయం ,శ్రీ రంగనాయక ఆలయంలో, ఈ చాముండేశ్వరి ఆలయంలో అర్చకులు ఆలేటి రంగన్న పంతులు, వేదాటి సత్యనారాయణ శాస్త్రి పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. కార్యక్రమంలో పట్టణ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్దేశపూర్వకంగా నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

- నేను నిధులు దుర్వినియోగం చేయలేదు
- ఎంఓ ముత్తినేని సుధీర్‌బాబుకు 6వ తేదీన నగదు రూ.4.60 లక్షలు అప్పగించా
- ఏ ప్రమాణానికైనా సిద్ధం
- ఉన్నతాధికారులు స్పందించి ఎంఓపై చర్యలు తీసుకోవాలి
- చివ్వెంల బీపీఎం జల్ల సాయికృష్ణ

నవతెలంగాణ-చివ్వెంల

పోస్టాఫీస్ నిధులను దుర్వినియోగం చేసినట్లు నాపై విచారణకు వచ్చిన అధికారులు ఐపీఓ సైదిరెడ్డి, ఎంఓ ముత్తినేని సుదీర్ బాబులు ఉద్దేశపూర్వకంగా తనపై కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమని చివ్వెంల గ్రామ బీపీఎం జల్ల సాయికృష్ణ తెలిపారు.మంగళవారం చివ్వెంల మండల కేంద్రంలోని బీపీఎం కార్యాలయం ముందు నిరసన తెలిపి అతను మాట్లాడాడు... పెన్‌పహాడ్ మండలపరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన తాను చివ్వెంల గ్రామంలో కొంతకాలంగా బీపీఎంగా పనిచేస్తున్నానని తెలిపారు.ప్రతినెల మాదిరిగానే గ్రామంలో 732 మంది లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు చెల్లించేందుకు గత నెల 22వ తేదీన సూర్యాపేట హెడ్ పోస్టాఫీస్ నుండి రూ.12లక్షలు మొదటిసారిగా తీసుకొచ్చానన్నారు.అనంతరం గత నెల 28వ తేదీన మరోసారి రూ.4లక్షలు తీసుకువచ్చానని తెలిపాడు.గ్రామంలో లబ్ధిదారులకు రూ.14 లక్షలు పంపిణీ చేయగా మిగిలిన వాటితో పాటు సుకన్య సమృద్ధి యోజన, సేవింగ్ డిపాజిట్లు, ఆర్డీలకు సంబంధించిన మొత్తం రూ.4.80 లక్షలు తిరిగి సూర్యాపేట హెడ్ పోస్టాఫీస్‌లో ఈ నెల 5వ తేదీన జమ చేయాల్సి ఉండగా, ఆరోజు లబ్ధిదారులకు నగదు ఇచ్చే వరకు కార్యాలయ సమయం ముగియడంతో, మరుసటి రోజు ఈనెల 6 శనివారం రోజున మధ్యాహ్నం భోజన విరామం తర్వాత హెడ్ పోస్టాఫీస్‌లో నగదు వేయడానికి తాను సిద్ధమవుతుండగా, అదే సమయంలో ఎంఓ ముత్తినేని సుదీర్ చివ్వెంల పోస్టాఫీస్ కార్యాలయానికి ఆకస్మిక తనిఖీకి రావడం జరిగిందని తెలిపారు.రికార్డులను పరిశీలించిన అనంతరం తన దగ్గర నిల్వ ఉన్న రూ.4.80 లక్షలలో రూ.4.60 లక్షలు రికవరీ తీసుకొని మిగతా రూ.20 వేలను తన వద్ద ఉంచి, సుధీర్ రికవరీ చేసుకొన్న రూ.4.60లక్షలు ఆ నగదును ఐఈ సూర్యాపేటలో చెల్లిస్తానని చెప్పి ఆ నగదును తీసుకొని వెళ్ళాడని తెలిపాడు. 5వ తేదీన చెల్లించాల్సిన నగదును 6వ తేదీ వరకు ఎందుకు చెల్లించలేదని మరోసారి ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని తనని హెచ్చరించి సుధీర్ అక్కడి నుండి వెళ్లిపోయాడన్నారు.మరలా తిరిగి సోమవారం మరో అధికార బృందం ఐపీఓ సైదిరెడ్డి, మెయిల్ ఓవర్సీస్ (ఎంఓ) ముత్తినేని సుదీర్ కలిసి పోస్టాఫీసుకు వచ్చినట్లు తెలిసిందన్నారు.అదే రోజు నేను నా ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా పోస్టాఫీస్‌కు రాలేనని ఈ అధికారులకు తెలియజేశానన్నారు.అయినా ఉద్దేశపూర్వకంగా తాను లేని సమయంలో చివ్వెంలబీపీఎం కార్యాలయానికి వచ్చి తనిఖీ చేశారని ఆరోపించారు.ముత్తినేని సుధీర్ తీసుకున్న రూ.4.60 లక్షలు శనివారం తీసుకెళ్లి ఐఈ సూర్యాపేట కార్యాలయంలో జమ చేయకుండా , అతని సొంతానికి వాడుకుని చిన్న ఉద్యోగిని అయిన తనపై డబ్బులు దుర్వినియోగం చేశాడని తప్పుడు సమాచారాన్ని మీడియా వారికి తెలిపి తనపై తప్పుడు కథనాలు రాయించారని తెలిపాడు.శనివారం మెయిల్ ఓవర్సీస్ సుధీర్ బీపీఎం కార్యాలయానికి వచ్చి తన దగ్గర తీసుకెళ్లిన రూ.4.60 లక్షలకు సంబంధించిన అన్ని ఆధారాలు తన దగ్గర ఉన్నాయని, తనపై తప్పుడు ఆరోపణ చేస్తూ తనని మానసికంగా ముత్తినేని సుధీర్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు.తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని,ఉన్నతాధికారులు విచారణ చేసి తనకు న్యాయం చేయాలని, తనపై తప్పుడు ఆరోపణలు చేసిన ముత్తినేని సుధీర్‌రావుపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

అసలు జరిగిందేంటి.....



గత నెల 22, 28వ తేదీలలో బీపీఎం జల్ల సాయికృష్ణ తెచ్చిన రూ.16లక్షలు రూపాయలలో రూ.14 లక్షలు 723 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయగా దాంట్లో మిగిలిన నగదుతో పాటు సుకన్య యోజన, ఫిక్స్ డిపాజిట్లు తదితర విషయాల ద్వారా వచ్చిన నగదు మొత్తం బీపీఎం దగ్గర రూపాయలు రూ.4.80 లక్షలు నిలువ ఉంది.బీపీఎం ఈనెల 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు సూర్యాపేటలోని హెడ్ పోస్టాఫీస్‌లో నగదు జమ చేయాల్సి ఉండగా లబ్ధిదారుల పంపిణీలో ఆలస్యమై జమ చేయలేదని బీపియం తెలుపుతున్నాడు. ఆలస్యం అయితే వెంటనే ఫోన్ ద్వారా గాని తనిఖీల ద్వారా గాని పోస్ట్ ఆఫీస్ అధికారులు మరుసటి రోజు నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలి, చివ్వెంల బీపీఎం సాయికృష్ణ మిగిలిన నగదు ఆలస్యం చేయడంతో వెంటనే మరోసారి రోజు ఈ నెల 6వ తేదీ శనివారం మధ్యాహ్న సమయంలో శాఖ రూల్స్ ప్రకారం విచారణకు వచ్చిన ఎంఓ ముత్తినేని సుధీర్ రికార్డులను పరిశీలించి, ఆ నగదును స్వాధీనం చేసుకొని అదే రోజు సూర్యాపేట హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో జమ చేస్తానని చెప్పి వెళ్లాడని బీపీఎం ఆరోపిస్తున్నాడు.ఇదే విషయంలో సుదీర్ మాత్రం తనకు నగదు అప్పజెప్పలేదని ఇంటి దగ్గర ఉన్నాయని, అదే రోజు నాలుగు గంటల వరకు జమ చేస్తానని తనకు చెప్పాడని ఆరోపిస్తున్నాడు. ఒకవేళ బీపీఎం సాయికృష్ణ నగదు అప్పజెప్పకుండా మాయమాటలు చెప్పే పరిస్థితి ఉన్నట్లయితే, అతని నుండి స్వతహాగా ఏదైనా పత్రం గాని అతనిపై యాక్షన్ తీసుకున్నట్లు ఏదైనా రశీదు గానీ ఇవ్వాల్సి ఉండగా అలాంటివి ఏమీ ఇవ్వకుండా సుధీర్ వెళ్ళాడు. అంటే నగదు తీసుకొని వెళ్ళాడు కాబట్టే తనకు ఎలాంటిది ఇవ్వకుండా వెళ్ళాడని బీపీఎం ఆరోపిస్తున్నారు.నగదు సాయంత్రం సమయం వరకు కూడా బీపీఎం నగదు జమ చేయనపుడు 6వ తేదీ నాడు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆరోజు ఎం మాట్లాడకుండా, అతను లేని సమయంలో మరుసటి రోజు విచారణకు వచ్చి అక్కడే ఉండి హడావుడిగా పత్రికలకు సమాచారం ఇవ్వాల్సిన అవసరమేంటని పలువురు ఆరోపిస్తున్నారు.నగదు రికవరీ చేసుకున్నారు కాబట్టి ఆతనిపై చర్యలు తీసుకోలేదని కావాలనే పోస్టాఫీస్ అధికారి సైదిరెడ్డి, సుధీర్ రూ. 4.60 లక్షలు కాజేసి తాను లేని సమయంలో చివ్వెంలో బీపీఎం కార్యాలనుకొచ్చి తనపై తప్పుడు కథనాలు ఉద్దేశపూర్వక ఆరోపణ చేస్తూ పత్రికలకు ప్రకటనలు ఇచ్చారని బీపీఎం ఆరోపిస్తున్నారు.ఓ చిన్న స్థాయి ఉద్యోగిని అయిన తనపై రూ 4.6 లక్షలు స్వాహా చేశాడని ఆరోపణలు చేయడంతో భావ్యం కాదని బీపీఎం ఆరోపిస్తున్నాడు.రూ.4.60లక్షలు కాజేసి కాపాడాల్సిన ఉన్నతాధికారే అహంకారంతో తనని ఇబ్బంది గురి చేయడం భావ్యం కాదని, వెంటనే తీసుకున్న నగదు చెల్లించి తనపై చేసిన ఆరోపణలు తప్పని ఒప్పుకోవాలని బీపీఎం కోరుతున్నారు.ఇదే విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి అసలు నగదు ఎవరి దగ్గర ఉన్నాయో తెలుసుకొని తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు..

బీపీఎం డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చానని చెబుతున్నాడు ఎంఓ ముత్తినేని సుధీర్



బీపీఎం సాయికృష్ణ డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చానని చెపుతున్నాడు.ఎలాంటి విచారణ కైనా సిద్ధం. డబ్బులు ఇచ్చినట్లు నిరూపించాలి.

మోత్కూర్‌లో ఘనంగా ఉగాది వేడుకలు



- ముత్యాలమ్మలకు బోనాలు, ఎడ్ల బండ్ల ప్రదర్శనలు

నవతెలంగాణ-మోత్కూర్

ఉగాది పండుగ అనగానే షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, బక్ష్యాలు, ఇళ్లకు మామిడి తోరణాలు, పంచాంగ శ్రవణం గుర్తొస్తాయి. కానీ మోత్కూరు మున్సిపాలిటీ లో మాత్రం ఉగాది వేడుకలను ప్రత్యేక తరహాలో జరుపుకున్నారు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా షడ్రుచుల ఉగాది పచ్చడితో పాటు మందు, మాంసాలు, ముత్యాలమ్మలకు బోనాలు, ఎడ్ల బండ్లు, వాహనాల ప్రదర్శనలతో ఆనందోత్సాహాలతో ఉగాది వేడుకలను నిర్వహించుకున్నారు వందేళ్లకు పైగా కొనసాగుతున్న సంప్రదాయంసుమారు వందేళ్లకు పైగా మోత్కూర్ లో ఈ సంప్రదాయం కొనసాగుతూ వస్తోంది. పూర్వం మోత్కూరులో వేసవిలో పెద్ద ఎత్తున ప్రజలకు అమ్మవారు (మసూచి) సోకి చనిపోయేవారు. గ్రామంలో తూర్పున, పడమర కొలువై ఉన్న ముత్యాలమ్మ తల్లి ఆగ్రహానికి గురి కావడంతోనే ప్రజలు అమ్మవారు సోకి చనిపోతున్నారని ప్రజలు, గ్రామ పెద్దలు భావిస్తున్నారు. దీంతో ఉగాది పర్వదినం రోజున ఊరంతా ముత్యాలమ్మలకు బోనాలు చేసి, జంతుబలి ఇచ్చి అమ్మవార్లకు శాంతింపజేయడంతో గ్రామంలో ఒక్కసారిగా అమ్మవారు(మసూచి) మాయమైపోయిందని గ్రామ పెద్దలు చెప్తున్నారు. దీంతో ఆనాటి నుంచి నేటి వరకు ఇదే సంప్రదాయం కొనసాగుతూ వస్తోంది. ఉగాది పండుగ రోజున గ్రామస్తులంతా ఉగాది పచ్చడితో పాటు తూర్పున(చెరువు కట్ట) ముత్యాలమ్మ, పడమర(అంగడిబజారు) ముత్యాలమ్మకు యాటలు, కోళ్ల బలి ఇచ్చారు. అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి శాకలు పోశారు. ఉగాది ముందురోజు రాత్రి మహిళలు భక్తి శ్రద్ధలతో చలి బోనాలు వండి. రైతులు తమ ఎడ్ల బండ్లను, వాహనాలు ఉన్నవారు తమ వాహనాలను కడుక్కుని రకరకాలుగా అలంకరించుకుని ముస్తాబు చేసి ఉగాది రోజున ఆ బోనాలను పసుపు, కుంకుమ, వేప మండలతో అలంకరించారు. ఇక్కడి ఉగాది వేడుకలను చూసేందుకు పట్టణ ప్రజల బంధుమిత్రులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎడ్ల బండ్లు, వాహనాల ప్రదర్శనలు పోటాపోటీగా నిర్వహించి. యువత బైకులతో విన్యాసాలు సుమారు రెండు, మూడు గంటల పాటు ఈ ప్రదర్శనలు జరిగాయి. అనంతరం మహిళలంతా బోనాలతో హైస్కూల్ ఆవరణ నుంచి నేరుగా ముత్యాలమ్మ ఆలయాలకు వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. పిల్లాపాపలను, పాడి పంటలను చల్లగా చూడాలంటూ అమ్మవార్లను వేడుకున్నారు. మోత్కూరుతో పాటు ఉగాది వేడుకలను మున్సిపల్ పరిధిలోని జామచెట్లబావి, కొండాపురం, ఆరెగూడెం గ్రామాల ప్రజలు కూడా జరుపుకుంటారు. అనంతరం స్థానిక శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో పండితులు నిర్వహించే పంచాంగ శ్రవణంతో వేడుకలను. ముగిస్తారు పట్టణం రోజురోజుకు విస్తరిస్తూ కల్చర్ మారుతున్నా ప్రజలు మాత్రం ప్రాధాన్యత తగ్గకుండా, ప్రాభవం కోల్పోకుండా ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు.